DHARANI NEWS DAILY

ధరణి న్యూస్

తెలుగు దినపత్రిక

www.dharaninews.com

సంపుటి : 01 సంచిక : 15, శుక్రవారం18-09-2026 పేజీలు : 08 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "ధరణి న్యూస్ " తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9700719535.

వైభవంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..

పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి
- సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం
- రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



'140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం'

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ

రష్యా నుంచి మురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించటంపై భారత్ దీటుగా స్పందించింది. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇంధన అవసరాలను వివిధ వనరుల నుంచి తీర్చుకుంటూ, మారుతున్న అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. అమెరికా ప్రతిపాదిత ఆంక్షల ప్రభావంపై భారత్ గత కొన్ని నెలలుగా ఆ దేశ అధికారులతో చర్చలు జరిపినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపైనా ఈ తరహా చర్యల ప్రభావం ఉండొచ్చని భారత ప్రతినిధులు అమెరికా అధికారులకు వివరించినట్లు వెల్లడించింది. ఇంధన దిగుమతుల విషయంలో భారత్ ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ

మిగతా 2లో

సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు

- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారిందన్న ప్రధాని
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయన్న మోదీ



సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్‌గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

చిప్ తయారీకి భారత్..

సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు,

మిగతా 2లో




2లో

పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు: జగన్ పై అనిత ఫైర్

- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య

ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది



- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాలను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూలించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత

మిగతా 2లో



2లో

యూపీఐ ఛార్జీలపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన


- దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని వార్నింగ్!
- పెట్రోల్ బంక్‌లకు రూ.2 వేలకుపైగా UPI చెల్లింపులపై రూ.5 ఫ్లాట్ ఛార్జీ
- ఆన్‌లైన్ చెల్లింపులు నిలిపివేయాల్సి రావచ్చని వ్యాపారుల హెచ్చరిక

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ఇద్దరు ఉగ్రవాదులు హతం

- జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- ఇద్దరు అనుమానిత జైషే మహమ్మద్ ఉగ్రవాదులు హతం
- సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త ఆపరేషన్
- మిగిలిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు కొనసాగింపు



2లో



2లో

ఆదిత్య ఠాక్రేకు రూ.500 కోట్ల లీగల్ నోటీసు

- సుశాంత్ మేనేజర్ డెత్ కేసులో కీలక మలుపు
- ఆదిత్య ఠాక్రే, అనిల్ దేశ్‌ముఖ్‌కు నోటీసులు జారీ చేసిన దిశ తండ్రి
- తన పోరాటాన్ని రాజకీయ ప్రేరేపితంగా చిత్రీకరించారని సతీశ్ ఆరోపణ
- దిశను ఎప్పుడూ కలవలేదన్న ఆదిత్య

చైనా నుంచి బయటకు వెళ్లడం ఇక అంత ఈజీ కాదు..

కొత్త రూల్స్‌తో షాక్!

- చైనాలో కొత్త నిష్క్రమణ ఆంక్షలు అమల్లోకి
- పౌరులు, విదేశీయుల ప్రయాణంపై అధికారులకు విస్తృత అధికారాలు
- జాతీయ భద్రత పేరుతో ఆంక్షలు విధించే అవకాశం
- నిబంధనలపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ తీవ్ర ఆందోళన
- విదేశీయులపైనా గతంలో ఆంక్షలు విధించిన ఉదాహరణలు



2లో

సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.

మిషన్ 2.0కు భారీగా నిధులు..

భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు.

దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు.

15 రోజుల్లోనే!..

భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తు చేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు.

ఆర్థిక వృద్ధి- ప్రపంచ నమ్మకం..

భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు. అదే సమయంలో ప్రపంచ దేశాలకు భారత్‌పై ఉన్న విశ్వాసం కూడా పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుత సవాళ్ల మధ్య కూడా దేశం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన రేటింగ్ సంస్థ జేసీఆర్ఏ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌లో తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదగడానికి సెమీకండక్టర్ రంగం ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు.

విశ్వకర్మ జయంతి- సెమీకాన్‌కు అనుసంధానం..

విశ్వకర్మ జయంతి రోజున సెమీకాన్ ఇండియా కార్యక్రమం జరగడం ప్రత్యేకమని ప్రధాని అన్నారు. సృష్టి, నిర్మాణానికి విశ్వకర్మ ప్రతీకగా భారత సంప్రదాయంలో భావిస్తారని చెప్పారు. ఒకవైపు శతాబ్దాల నాటి నిర్మాణ సంప్రదాయం, మరోవైపు 21వ శతాబ్దపు సాంకేతికత, ఆలోచన ఈ రెండింటి కలయికే ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ లక్ష్యానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు ఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో సెమీకాన్ ఇండియా 2026 జరుగుతోంది.

సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్ అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్ రంగానికి చెందిన కంపెనీలు, నిపుణులు, పెట్టుబడిదారులు ఇందులో పాల్గొంటున్నారు.

ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది

భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ ఇక కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయాత్మకమైన సమాధానాలను ఇస్తుందని ప్రపంచానికి చాటిచెప్పాయి.

దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలి జాన్ని నిర్మూలించాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదా లు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమ య్యాయి. దేశ సరిహద్దు లు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. " ధారా 370 కా అంత, సర్జిక ల స్ట్రాఇక, ఏయర స్ట్రాఇక ఔర పరేశన సిందూర, ఇన నిర్ణయోం నే దునియా కో బతా దియా కి అబ భారత కేవల నిందా నహీం కరతా, నిర్ణాయక జవాబ దేతా హై। నక్సలవాద సమాప్త హో...

కర్ణాటక ప్రజలకు షా శుభాకాంక్షలు.. మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే క్రమంలో నిజాంలు, రజాకార్ల క్రూర పాలనను అంతం చేసిన స్వే చ్ఛా కాంక్ష, దేశభక్తి అనే అజేయమైన స్ఫూర్తిని ఈ రోజు భావి తరాలకు గుర్తుచేస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్య పోరాట అమరవీ రులకు వందనాలు." అని ఎక్స్‌లో అమిత్ షా మరో పోస్ట్ పెట్టారు.

ప్రధానికి ముర్ము, చంద్రబాబు, పవన్ పుట్టినరోజు శుభాకాంక్షలు

మరోవైపు, గురువారం నరేంద్ర మోదీ పుట్టిన రోజు కావడంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన 25 ఏళ్లలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుపరిపాలనను అందించారని నరేంద్ర మోదీని ముర్ము కొనియాడారు. ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పారని ప్రశంసించారు. ఈ ప్రజా సేవను మరింతకాలం కొనసాగించేలా మోదీ మరింత ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రధానమంత్రీ శ్రీ ఏఋతీవఅ-నతీఎశీంఱ జీ కో జన్మదిన కీ హార్దిక బధాఈ ఔర శుభకామనాఏం। విగత 25 వర్షోం మేం ముఖ్యమంత్రీ ఔర ప్రధానమంత్రీ కే కార్యకాల మేం ఆపనే సుశాసన కే అనేక నఏ ప్రతిమాన స్థాపిత కిఏ హైం తథా సమావేశీ వికాస కో అభూతపూర్వ గతి ఏవం నఈ దిశా

ప్రదాన కీ హై। సాంస్కృతిక గౌరవ కీ భావనా కే సాథ... దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్ప ప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం వరకు 25 ఏళ్ల మోదీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చిందన్నారు. మోదీ సేవాగుణం, సంకల్పం, సుపరిపాలన, విజన్ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల్లో స్ఫూర్తి నింపుతోందని అభిప్రాయపడ్డారు. భరతమాత సేవలో నిరంతరం శ్రమిస్తున్న మోదీకి వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

మోదీకి దేవేగౌడ బర్త్ డే విషెస్.. ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ. గురువారం మోదీ జన్మదినం కావడంతో విషెష్ చెబుతూ ఓ లేఖను రాశారు. దీన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో షేర్ చేశారు. నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం జీవించాలని, ఆరోగ్యంగా ఉండాలని దేవేగౌడలో లేఖలో ఆకాంక్షించారు. దేశాన్ని ముందుకు నడిపించడంలోనూ, దేశ సేవలోనూ నిరంతరం శక్తిని కలిగి ఉండాలని అన్నారు.

'140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం'

మార్గాలను అనుసరిస్తోందని కేంద్రం పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు మారుతున్న కొద్దీ కొనుగోలు వనరులను కూడా సర్దుబాటు చేసుకుంటామని తెలిపింది. అమెరికా బిల్లు ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని, తదుపరి పరిణామాలను బట్టి ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపింది. అదే సమయంలో దేశీయ వాణిజ్య, పరిశ్రమల సంస్థలతో కలిసి పనిచేసి కొత్త పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రభావాలను ఎదుర్కొనేందుకు చర్యలు చేపడతామని పేర్కొంది.

అమెరికా సభలో బిల్లుకు ఆమోదం.. రష్యా, ఇరాన్‌పై ఆంక్షలను మరింత కఠినతరం చేసే 'లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'కు అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 262 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 159 మంది వ్యతిరేకించారు. ఇప్పటికే అమెరికా సెనెట్‌లోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించింది. దీంతో తదుపరి ప్రక్రియ కోసం బిల్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్దకు వెళ్లింది. ఈ చట్టంలో రష్యా ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ఆ దేశ ఇంధన ఎగుమతులకు సంబంధించిన సంస్థలు, నౌకలపై చర్యలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేసే ప్రధాన దేశాలపై అమెరికా అదనపు ఒత్తిడి తీసుకొచ్చేలా నిబంధనలు రూపొందించారు.

భారత్‌కు 100 శాతం సుంకం ముప్పు?.. ఈ బిల్లులోని కీలక నిబంధన అమెరికా అధ్యక్షుడికి రష్యా పెట్రోలియం లేదా సహజవాయువు దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం కల్పిస్తుంది. రష్యా చమురు కొనుగోలు చేసే ప్రధాన దేశాల్లో భారత్, చైనా ఉండటంతో ఈ నిబంధనల ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. అయితే బిల్లు ఆమోదమైనంత మాత్రాన భారత్‌పై తక్షణమే 100 శాతం సుంకం అమల్లోకి వచ్చినట్లు కాదు. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, అందులో పేర్కొన్న పరిస్థితులు నెరవేరితే అమెరికా అధ్యక్షుడు ఆ అధికారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అంటే ప్రస్తుతానికి ఇది తక్షణ సుంకం కాకుండా భవిష్యత్తులో సుంకం విధించే అవకాశం కల్పించే చట్టపరమైన మార్గం మాత్రమే. రష్యాపై ఆంక్షలతో పాటు ఇరాన్‌కు సంబంధించిన ఆంక్షలను కూడా చేర్చారు. ట్రంప్ కోరిన మేరకు ఇరాన్‌పై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను మరో ఐదేళ్లు పొడిగించే అంశం కూడా బిల్లులో ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జీవవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.దసెప్టెంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఆపరేషన్

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. హతమైన వారి గుర్తింపు, ఇతర వివరాలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

లష్కరే ఉగ్రవాది హతం

ఇటీవల దక్షిణ కశ్మీర్‌లోని సైదపోరా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (రాజు) ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. జులై 8న ఐదు రోజుగా దాక్కొని ఉన్న ఎల్ఈటీ ఉగ్రవాదని ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైదపోరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే జులై 8 ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మేలో దేశాన్ని కుదిపేసిన పుల్వామా ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి అర్జుమంద్ గుల్జార్ అలియాస్ బుర్హాన్ హంజా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హంజా, రావల్పిండి కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

యూపీఐ ఛార్జీలపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన

యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించే నిర్ణయంపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రూ.2 వేలకుపైగా విలువైన లావాదేవీలపై ఛార్జీలు విధించడాన్ని వ్యాపార సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఢిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపార సంఘం 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' ఈ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా వ్యాపారులు నిరసనలకు దిగుతారని హెచ్చరించింది.

పెట్రోల్ బంక్‌లపై అదనపు భారం

దేశవ్యాప్తంగా పలువురు పెట్రోల్ బంక్ నిర్వాహకులు తమను సంప్రదించి ఆందోళన వ్యక్తం చేశారని సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. రూ.2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై వీణ= విధిస్తే, ఆన్‌లైన్ చెల్లింపులను స్వీకరించడం నిలిపివేయాల్సి రావచ్చని వారు చెబుతున్నారని పేర్కొన్నారు. సాధారణంగానే కారులో పెట్రోల్ లేదా డీజిల్ నింపినప్పుడు బిల్లు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఉంటుందని గోయల్ వివరించారు. ట్రక్కులకు ఇంధనం నింపితే బిల్లు రూ.10 వేలు దాటుతుందని చెప్పారు. మరోవైపు పెట్రోల్ బంక్ నిర్వాహకులకు లీటరుకు లభించే కమిషన్ చాలా తక్కువగా రూ.3 నుంచి రూ.4 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై వీణ= భారం పడితే తమ లాభాలపై ప్రభావం చూపుతుందని పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే క్రెడిట్ కార్డులపై ఛార్జీలు

క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇప్పటికే 0.8 శాతం నుంచి 1 శాతం వరకు వీణ= విధిస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పుడు యూపీఐ చెల్లింపులపైనా ఛార్జీలు వస్తే తమపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కొన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద "రూ.2 వేల కంటే ఎక్కువ విలువైన యూపీఐ చెల్లింపులు స్వీకరించరు" అని బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి రావచ్చని వ్యాపార సంఘాలు చెబుతున్నాయి.

అయితే తాజా యూపీఐ విధానంలో ఇంధనం వంటి కొన్ని రంగాల్లో రూ.2 వేలకుపైగా లావాదేవీలకు శాతం ఆధారిత వీణ=కు బదులుగా ప్రతి లావాదేవీకి రూ.5 ఫ్లాట్ వీణ= ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఛార్జీ వినియోగదారుల నుంచి నేరుగా వసూలు చేయరాదని కూడా స్పష్టం చేసింది.

డిజిటల్ చెల్లింపులకు బ్రేక్ పడుతుందా?

వీణ=ను వినియోగదారులపై కాకుండా వ్యాపారులపై విధిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, చివరకు దాని ప్రభావం వినియోగదారుల పైనా పడే అవకాశం ఉందని సీటీఐ ప్రధాన కార్యదర్శి గుర్మీత్ అరోరా, రమేశ్ అహుజా పేర్కొన్నారు. ఢిల్లీలోని చాందినీ చౌక్, సదర్ బజార్, కరోల్ బాగ్, కన్నాట్ ప్లేస్, లజ్‌పత్ నగర్, సరోజినీ నగర్ వంటి ప్రధాన మార్కెట్లలో 70 శాతానికిపైగా వ్యాపారులు యూపీఐ చెల్లింపులు స్వీకరిస్తున్నారని సీటీఐ తెలిపింది. వ్యాపారులపై భారం పెరిగితే కొందరు నగదు చెల్లింపులను ప్రోత్సహించే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది.

దీనివల్ల ప్రస్తుతం విస్తృతంగా వినియోగంలో ఉన్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వం మాత్రం వ్యవస్థను దీర్ఘకాలికంగా కొనసాగించేందుకు, చెల్లింపు వ్యవస్థలోని బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, యాప్ సంస్థలకు సంబంధించిన ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ వీణ= విధానం తీసుకొచ్చినట్లు చెబుతోంది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితంగానే ఉంటాయని, రూ.2 వేల వరకు వ్యాపార చెల్లింపులపైనా ఉండదని స్పష్టం చేసింది.

వైభవంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.. పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు: జగన్ పై అనిత ఫైర్

ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

చైనా నుంచి బయటకు వెళ్లడం ఇక అంత ఈజీ కాదు.. కొత్త రూల్స్‌తో షాక్!

చైనా ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశ పౌరులతో పాటు విదేశీయులు చైనా నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకునే అధికారం అధికారులకు ఈ నిబంధనలు కల్పిస్తున్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) తెలిపింది. ఈ నిర్ణయం అంతర్జాతీయంగా గుర్తించిన దేశాన్ని విడిచి వెళ్లే హక్కుకు విరుద్ధంగా ఉందని పేర్కొంది.

సెప్టెంబరు 15 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. జాతీయ భద్రత, ప్రమాదాల పేరుతో, స్పష్టత లేని కారణాలతో ప్రయాణాన్ని అడ్డుకునే అవకాశం అధికారులకు కల్పించారని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆరోపించింది. దేశం విడిచి వెళ్లడంపై ఆంక్షలు విధించాలంటే అవి అవసరమైనవి, సముచితమైనవిగా ఉండాలని అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలు చెబుతున్నాయని సంస్థ పేర్కొంది. హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆసియా విభాగం డిప్యూటీ డైరెక్టర్ మాయా వాంగ్ ఈ నిర్ణయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరిని దేశం నుంచి బయటకు వెళ్లనివ్వాలి? ఎవరిని అడ్డుకోవాలి? అన్నది అధికారులు తమ ఇష్టానుసారం నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతోందని ఆమె అన్నారు. మానవ హక్కుల కార్యకర్తలు, కొన్ని మైనారిటీ వర్గాల అంతర్జాతీయ ప్రయాణాలపై ఇప్పటికే చైనా అధికారులు నిఘా, ఆంక్షలు పెంచారని తెలిపారు. విదేశీయులపైనా ఇదే పరిస్థితి ఉండొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ హెచ్చరించింది. 2025 జులైలో ఓ అమెరికా ప్రభుత్వ ఉద్యోగి, వెల్స్ ఫార్గో బ్యాంక్ అధికారి చైనా నుంచి బయటకు వెళ్లకుండా అధికారులు అడ్డుకున్నారని పేర్కొంది. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపింది. చైనా గత దశాబ్దంలో దేశం విడిచి వెళ్లే విషయంలో ఆంక్షలను క్రమంగా పెంచిందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ పేర్కొంది.

ముఖ్యంగా మతపరమైన మైనారిటీలు, మానవ హక్కుల కార్యకర్తలపై ప్రయాణ పరిమితులు పెరిగాయని తెలిపింది. 2016లో జిన్‌జియాంగ్ అధికారులు గతంలో జారీ చేసిన పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్న తర్వాత మైనారిటీ ఉయ్ గర్ ముస్లింల విదేశీ ప్రయాణంపై ఆంక్షలు మరింత తీవ్రమయ్యాయని చెప్పింది. కొత్త నిబంధనలు భావ వ్యక్తీకరణ, విద్యా స్వేచ్ఛపై కూడా ప్రభావం చూపొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆందోళన వ్యక్తం చేసింది. దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకుంటారనే భయంతో చైనా పౌరులు, విదేశీయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో వెనుకడుగు వేసే అవకాశం ఉందని పేర్కొంది.

ఆదిత్య ఠాక్రేకు రూ.500 కోట్ల లీగల్ నోటీసు

దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియన్ మృతి కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రేకు రూ.500 కోట్ల నష్టపరిహారం కోరుతూ లీగల్ నోటీసు జారీ అయ్యింది. ఎన్సీపీ (ఎస్పీ) నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌కు కూడా ఈ నోటీసులు అందాయి. దిశ మృతిపై న్యాయం కోసం తాను చేస్తున్న పోరాటాన్ని రాజకీయ ప్రేరేపితంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తూ ఆమె తండ్రి సతీశ్ నష్టపరిహారం కోరారు.

ఆరేళ్ల తర్వాత మళ్లీ తెరపైకి

2020 జూన్ 8న ముంబయిలోని ఓ భవనం నుంచి కిందపడి దిశా సాలియన్ మృతి చెందారు. ఆమె మరణించిన కొద్ది రోజుల వ్యవధిలోనే నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ తన ఫ్లాట్‌లో మృతిచెందారు. వరుసగా చోటుచేసుకున్న ఈ రెండు ఘటనలు అప్పట్లో మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఆ సమయంలో అధికారంలో ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వంపై దిశ మృతి కేసును కప్పిపుచ్చేందుకు ప్రయత్నించిందనే ఆరోపణలు వచ్చాయి. అయితే దిశ మృతి సమయంలో ఆమె తండ్రి సతీశ్, తన కుమార్తె హత్యకు గురైందని, ఆమెపై అత్యాచారం జరిగిందని, లేదా సుశాంత్ మృతితో ఈ ఘటనకు సంబంధం ఉందని ప్రచారం జరిగింది. కానీ వీటిపై ఆమె తండ్రి ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయలేదు.

కోర్టులో దిశ తండ్రి పిటిషన్

అయితే ఇటీవల కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో మాత్రం సతీశ్ పలు ఆరోపణలు చేశారు. తన కుమార్తె మృతి చెందిన రోజున ఆమె ఇంట్లో పార్టీ ఏర్పాటు చేసిందని అందులో పేర్కొన్నారు. ఆ పార్టీకి ఆదిత్య ఠాక్రేతో పాటు ఆయన బాడీగార్డులు, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియా, మరికొందరు హాజరయ్యారని తెలిపారు. దిశపై సామూహిక అత్యాచారం జరిగిందని చెప్పేందుకు తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని కేసులో వాదిస్తున్న న్యాయవాది చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఆరేళ్ల తర్వాత దిశా సాలియన్ మృతి కేసు దర్యాప్తు ఇటీవలే సీబీఐ చేతుల్లోకి వెళ్లింది.

క్షమాపణలు చెప్పాలని డిమాండ్

ఈ క్రమంలోనే తన కుమార్తె మృతి కేసులో న్యాయం కోసం తాను చేస్తున్న పోరాటాన్ని రాజకీయ ప్రేరేపితమైనదిగా చిత్రీకరించేలా వ్యాఖ్యలు చేశారని సతీశ్ ఆరోపించారు. తన పరువుకు నష్టం కలిగించేలా చేసిన వ్యాఖ్యలకు ఆదిత్య ఠాక్రే, అనిల్ దేశ్‌ముఖ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ క్షమాపణలను ప్రధాన మీడియా సంస్థల్లో ప్రచురించాలని, ప్రసారం చేయాలని కోరారు. అంతేకాకుండా వారు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లోనూ క్షమాపణలను పోస్ట్ చేయాలని లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు రూ.500 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని సతీశ్ డిమాండ్ చేశారు.

ఆరోపణలను తోసిపుచ్చిన ఆదిత్య

మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలను ఆదిత్య ఠాక్రే ఖండించారు. తాను దిశా సాలియన్‌ను ఎప్పుడూ కలవలేదని, ఆమె తనకు పరిచయం కూడా లేదని స్పష్టం చేశారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. గత ఆరేళ్లుగా రాజకీయ ఉద్దేశాలు, వ్యక్తిగత ద్వేషంతో తన పేరును ఈ దురదృష్టకర ఘటనతో ముడిపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని గతంలో ఆరోపించారు. వాస్తవాలు లేని ప్రచారం, టీవీ చర్చలు, మీడియా ట్రయల్స్ వల్ల నిజాలు మారవని అన్నారు. అలాగే అధికారిక సంస్థలు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని కోరారు. తనను, తన కుటుంబాన్ని వ్యక్తిత్వ హననం, తప్పుడు ప్రచారంతో నోరు మూయించవచ్చని ఎవరైనా భావిస్తే అది పొరపాటేనని ఆదిత్య పేర్కొన్నారు. సత్యం కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

DHARANI NEWS DAILY
ధరణి న్యూస్
www.dharaninews.com
తెలుగు దినపత్రిక

ట్రెజరీ ఆఫీస్‌పై ఏసీబీ దాడి: రూ. లక్ష లంచం తీసుకుంటూ దొరికిన అధికారులు



చేవెళ్ల, ధరణి న్యూస్, సెప్టెంబర్ 17: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఒక పనికి సంబంధించి బాధితుడి నుంచి రూ. 1,00,000 లంచం తీసుకుంటుండగా సంబంధిత అధికారులను ఎసిబి బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. బాధితుని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేసి లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం కార్యాలయంలోని రికార్డులను పరిశీలిస్తూ విచారణ వేగవంతం చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి






- భక్తి గీతాలు ఆలపించిన సినీ నేపథ్య గాయకులు

- మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడిన జగ్గారెడ్డి



సదాశివపేట ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను అలరించారు. అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. ఓవైపు భక్తి గీతాలు మరోవైపు భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు ఈ సంగీత విభావరి కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయా రెడ్డి పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర.



అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలకు మంత్రి కి ఆహ్వానం



సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:.దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రిదామోదరరాజనర్సింహా ఆవిష్కరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాసభల లక్ష్యాలు, నిర్వహణ, డిమాండ్లను మంత్రికి వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం కింద రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు ఉన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సదశివపేట్ పట్టణశీలోని గురునగర్ కాలానీలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరావేయడం జరిగింది, మరియు భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు





సదాశివపేట ధరణి న్యూస్, సెప్టెంబర్ 17: సదాశివపేట పట్టణంలో స్థానిక శ్రీరామ కలమందిర్ లో మోడీగారి పేరు మీద అర్చన చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరు సంగమేశ్వర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ శైలం యాదవ్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 12సవత్సరాలు గుజరాత్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి 13 స వత్సరాల నుండి భారత దేశ అభివృద్ధి కి బాటలు వేస్తున్న నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు వారి సేవలు దేశశీ అభివృద్ధికి ఎంతో అవసరం, పేద ప్రజలకు ఉచిత రేషన్ ఉజ్వల పథకం ద్వారా 40కోట్లమందికి గ్యాస్ పంపిణీ, జన్ ధన్ పథకం ద్వారా బ్యాంకు అకౌంట్ లు లేని వారికి అకౌంట్ లు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేషనల్ హైవే రోడ్లు సభివృద్ధి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు మరియు ఆర్టికల్ 370 రద్దు, నోట్ల రద్దు త్రిబుల్ తలక్ వంటి సాహసోపెతమైన నిర్ణయాలు, రామ్ మందిర్ నిర్మాణం వంటివి ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరు, ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు శ్రీకాంత్ రాజ్ విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, అశోక్ స్వామి,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు శేఖర్, సుధాకర్, విక్రమ్ రెడ్డి, కృష్ణ గౌడ్, గొల్లపల్లి శ్రీనివాస్, శివకుమార్, లొంకా హరికృష్ణ, ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రేకింగ్ న్యూస్



ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:తెలంగాణ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పైన కల్పిత నాయకుడని బుక్కును రాశాను రిలీజ్ చేస్తానని అడ్డగోలుగా తిరుగుతున్న ఊరబంధిని అరెస్టు చేసిన పోలీసులు

ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం.. రోగులకు పండ్ల పంపిణీ చేసిన: నేషనల్ హ్యూమన్ రైట్స్ బృందం

నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ప్రపంచ రోగి భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్ఎం డాక్టర్, వైద్య సిబ్బంది సమక్షంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రభాకర్, రాయికోడ్ మండల అధ్యక్షులు కె. శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

DHARANI NEWS DAILY
ధరణి న్యూస్
www.dharaninews.com
తెలుగు దినపత్రిక

రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటూ చేపట్టిన పాదయాత్ర కు స్వాగతం పలికిన జగ్గారెడ్డి.

రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్న హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు ను సంగారెడ్డి లో ఘనంగా సన్మానించిన జగ్గారెడ్డి.





సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:.పాదయాత్ర అడుగడుగునా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారుదేశం కోసం రాహుల్ కుటుంబం చేసిన త్యాగాలను సామాన్య ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయందేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మన ముందున్న లక్ష్యం.ఇప్పటికే 4 రాష్ట్రాల్లో 1590 కిలోమీటర్లు నడిచి వేలాది మందిని స్వయంగా కలిశారు.. కాశ్మీర్ కు చేరుకునే వరకు లక్షల మందిని కలుస్తారు. పాదయాత్ర పూర్తికాగానే వెంకటేశ్వర్లును తీసుకెళ్లి స్వయంగా నేనే రాహుల్ గాంధీని కలిపిస్తాను.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఒంగోలుకు చెందిన ఏపీ హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు చేపట్టిన పాదయాత్ర గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాదయాత్రకు స్వాగతం పలికి, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నది దేశం లోని సామాన్య ప్రజలందరి అభిప్రాయం అని, అదే వెంకటేశ్వర్లు పాదయాత్ర లో సైతం వ్యక్తం అవుతుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు రాష్ట్రాల మీదుగా సుమారు 1,590 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తి చేశారని తెలిపారు. తన ప్రయాణంలో భాగంగా హోటళ్లు, రహదారుల వెంట ఉన్న టీ స్టాళ్లు, పొలాలు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో సామాన్య ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు.ఇప్పటివరకు సుమారు 30 వేల మందిని కలిసిన వెంకటేశ్వర్లు తన పాదయాత్ర అనుభవాలను తనతో పంచుకున్నారని జగ్గారెడ్డి తెలిపారు. దేశ ప్రజలతో మాట్లాడినప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోందని వెంకటేశ్వర్లు చెప్పారని అన్నారు.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్ర మొత్తం సుమారు 4,500 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని, ఈ ప్రయాణంలో రెండు లక్షలకు పైగా ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు జగ్గారెడ్డి వివరించారు.
దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలు, దేశం కోసం ఆయన కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ వెంకటేశ్వర్లు ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టారని పేర్కొన్నారు.పాదయాత్ర పూర్తయిన అనంతరం వెంకటేశ్వర్లును స్వయంగా తీసుకెళ్లి రాహుల్ గాంధీని కలిపిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

సింగూర్ కెనాల్ , పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ





సంగారెడ్డి, ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:
జిల్లాలో నీటిపారుదల పనులు, వ్యవసాయ రంగానికి నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌ల భద్రత, తనిఖీ నివేదికలు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ నివేదికలపై సమీక్షించారు. సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పంటలు సాగు చేసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
జిల్లాలో తాగునీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో సమర్పించాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు డ్యామ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు. నీటిపారుదల పనులకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి జిల్లాలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాగునీరు, తాగునీరు, నీటి నిల్వలు, చేపట్టిన పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై శాఖల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.
అందోల్ నియోజకవర్గంలో పోస్ట్‌మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు అవసరమైన అదనపు సౌకర్యాలు, వసతిగృహాల పరిస్థితులను పరిశీలించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విద్యావతి, జైభీమ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖేడ్ లో గణేష్ మండపాల వద్ద బ్లీచింగ్ పౌడర్ చెల్లిస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ఖేడ్ మున్సిపల్‌పట్టణంలోని 11,15 వార్డుల్లో ఉన్న గణేష్ మండపాల వరిసర ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా ఉండటానికి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి ఆదేశాల మేరకు గురువారం బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తున్నట్లు ఖేడ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి మండపాల వద్ద మురికి కాలువలు, సీసీ రోడ్లను మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని, మున్సిపల్ అధికారుల సూచనలను పాటిస్తూ ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఖేడ్ పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ చైర్మన్, కమిషనర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులను వేగవంతం చేస్తున్నారని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ .సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్ రావు నిర్వహించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం 9వ వార్డు గొల్లగూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి సండే మార్కెట్‌లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, వినాయక చవితి పూజ కార్యక్రమాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఐక్యత, సోదరభావంతోనిర్వహించడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు చక్రపాణి, యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, మల్లేశం,వెంకటేష్ తదితరులు,కాలనీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



ముసిపల్లి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:మండలం ముగ్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ మరియు పంచాయతీ సెక్రటరీ నరసింహులు అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్, తెలుగు మీడియం హెడ్మాస్టర్ యాదయ్య సార్, వార్డ్ మెంబర్ చల్మెడ వీరేశం. వార్డ్ మెంబర్ ఫెరోసాన్ ఖాన్. వార్డ్ మెంబర్ నస్రిన్ బేగం. బాయికాడిఈశ్వరప్ప. ఎంపల్లి నాకిశెట్టి .ఇస్మాయిల్ పటేల్ .బాయికాడిఈరన్న .చాంద్ పాషా పటేల్ కిష్టయ్య .సిజావుద్దీన్ .గౌస్‌ఉద్దీన్ రహీంఖాన్ .సోఫీ .లైన్మెన్ కిష్టయ్య. అంగన్వాడి టీచర్ సరళ .ఆశా వర్కర్ జయసుధ .గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ కాళికదేవి ఆలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు

శ్రీ విశ్వకర్మ జెండా ఆవిష్కరణ ..యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన: వడ్ల కాశీనాథ్



నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ఖేడ్ మున్సిపాలిటీలోని 11వ వార్డు వడ్లగల్లీలోని శ్రీ కాళికదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవ కార్యక్ర మాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం11:00 గంటలకు శ్రీ కాళికదేవికి అభిషేకంకార్యక్రమం నిర్వహించిన అనంతరంవిరాట్ విశ్వకర్మ భగవానుని జెండా ఆవిష్కరించి అన్నదానం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు యజ్ఞం కార్యక్రమం వడ్ల కాశీనాథ్ దంపతులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6:45 నిమిషాలకు నిమజ్జనికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అంతకుముందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానునికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా కాళికదేవి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ ఐక్యమత్యంతో మెలగాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వడ్ల బ్రహ్మంచారి పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వడ్ల వెంకటరమణచారి, వడ్ల జ్ఞానేశ్వర్, వడ్ల సాయేందర్,ర్యకల్ వడ్ల సుభాష్,వడ్ల వీరన్న, వడ్ల అశోక్, వడ్ల సాయిలు, వడ్ల శ్రీను, కమ్మరి సంజీవ్ కుమార్ లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

DHARANI NEWS DAILY
ధరణి న్యూస్
www.dharaninews.com
తెలుగు దినపత్రిక

రాబోయే రెండేళ్లలో వైద్య రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో సంగారెడ్డి మెడికల్ కళాశాల : మంత్రి దామోదర్ రాజనర్సింహ











సంగారెడ్డి, ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.గురువారం సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ,చదువులో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే వైద్యం, విద్య, సాధికారత, సామాజిక భద్రత వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సుమారు రూ.500 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు కలిగిన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణను వైద్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.భవిష్యత్తులో వైద్యులుగా ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ సమాజం పట్ల బాధ్యతను మరువరాదని మంత్రి అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వాలు, నాయకత్వాలు శాశ్వతం కావని, ప్రజలకు నిరంతరం సేవలందించేలా వ్యవస్థలను బలోపేతం చేయడమే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని, సమాజ సేవ ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ,సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. సి.ఎస్.ఆర్ (సిఎస్ఆర్) నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున వరుసగా 6 నెలల పాటు ఉచితంగా పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు . క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ఇతర సంస్థల సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశరావు, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, హేటిరో ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, మెడికల్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం వంటి విలువలను ప్రజాపాలన దినోత్సవం మనకు గుర్తు చేస్తాయి.





సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు 17.09.2026 న సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని తెలిపారు. అనంతరం అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.

ప్రజాపాలన అంటే ప్రజలచేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజున సమాజానికి సేవ చేయాలనే ఏ ఉత్సాహంతో విధుల్లో చేరామో, అదే సేవాభావాన్ని చివరి వరకు కొనసాగిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం వంటి విలువలను ప్రజాపాలన దినోత్సవం మనకు గుర్తు చేస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిస్., సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి. రమేష్, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, రామకృష్ణ రెడ్డి, రామునాయుడు, నగేష్, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, ఎస్‌బీ, డీసీఆర్‌బీ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైడ్ లో నేడు వైభవంగా శ్రీ కాళికమాత కు క్షీరాభిషేకం నిర్వహించిన: వడ్ల శ్రావణి దత్తాత్రి

- అమ్మవారికి విశేష పూజలు -- భక్తుల మంగళ హారతులు



నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ఖేడ్ మున్సిపల్ పట్టణంలో 11 వార్డ్ వడ్ల గల్లి లో శ్రీ కాళికదేవి శాంత స్వరూపిణిగా వెలసిన అమ్మవారి భద్రపద మాసం పురస్కరించుకొని అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగాయి. ఈ అభిషేక ఉత్సవాలలో భాగంగా గురువారం గురు ఉదయం 10:00 గంటలకు శ్రీ కాళిక దేవి అమ్మవారికి క్షీరాభిషేకం, పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ వడ్ల దత్తాత్రి శ్రావణి, వడ్ల సుభాష్ మానెమ్మ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళికాదేవి కమిటీ సభ్యులందరూ వడ్ల బ్రహ్మం, వడ్ల కాశీనాథ్, వడ్ల జ్ఞానేశ్వర్, వడ్ల సుభాష్, వడ్ల సాయిలు,వడ్ల శీను, కమ్మరి సంజీవ్ కుమార్ లు తదితరులు పెద్ద పాల్గొన్నారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు వడ్ల భూమయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు అలంకరణలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారిని వేంచేపు చేసి సేవను ప్రారంభించారు. మహిళలు, భక్తులు ఇళ్ల ముందు ముగ్గులు వేసి, నీళ్ల జల్లి, మంగళహారతులతో అమ్మవారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న ఆంజనేయులు గౌడ్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శ.





సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ఇటీవల అనారోగ్యానికి గురైన మరెపల్లి ఆంజనేయులు గౌడ్‌ను సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు.ఆంజనేయులు గౌడ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సిడి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, అంజి రెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాం రావు, ధనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమలపూర్ చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన: సబ్ కలెక్టర్ ఉమా హారతి



నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం కమలపూర్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం నిర్వహించే స్థలాన్ని గురువారం నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమా హారతి, డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ శేఖర్, తహసీల్దార్ విష్ణు సాగర్ ,మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్‌కలెక్టర్ ఉమా హారతి అధికారులకు ఆదేశించారు. చెరువు వద్ద భద్రత, వెలుతురు, రాకపోకలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానూర్ ఎస్ఐ కోటేశ్వరరావు, పోలీసు సిబ్బంది, సంబంధిత అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

DHARANI NEWS DAILY
ధరణి న్యూస్
www.dharaninews.com
తెలుగు దినపత్రిక

గణేష్ నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు..









జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

శోభాయాత్ర మార్గాల్లో రోడ్ల పరిస్థితి, మరమ్మతులు, నిమజ్జన ప్రాంతంలో బారికేడింగ్, లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై చర్చ.

సంగారెడ్డి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17: సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బంది భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించే దిశగా ఈ రోజు తేదీ: 19.09.2026 నాడు జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, అలాగే నిమజ్జనం జరిగే నారింజ వాగు వద్ద బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయా ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి, చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.
గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సమావేశంలో సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు.
ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

మునిపల్లి మండల్ పెద్దలోడి గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ ఘటన.







మునిపల్లి ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:
మండలం పెద్దలోడి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈరోజు ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుపైతర సాయికుమార్.తాజా మాజీ జెడ్పీటీసీపైతర మీనాక్షి సాయికుమార్. సంగారెడ్డి మరియు సదాశివపేటప్రభుత్వఅసుపత్రిలో సుమారు 40 మంది విద్యార్థులు చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డి ఎం హెచ్ ఓ.నిహోస్పిటల్ సూపర్డెంట్మురళీకృష్ణని మునిపల్లి ఎంఈఓ ని హాస్పిటల్ లో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులువిద్యార్థులతో మాట్లాడిఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది.విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం,అవసరమైన అన్ని చికిత్సా సౌకర్యాలు వెంటనే అందించాలని వారు వైద్య అధికారులను కోరారు.పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు.ఘటనకు కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోపెద్దలోడి సర్పంచ్ రాజు సిపిఎం నాయకులు మునిపల్లి రమేష్ మాజీ సర్పంచ్ శంకర్ పెద్దలోడి ఉప సర్పంచ్ ప్రేమానంద్పెద్దలోడి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు
మొగులయ్య.ఖమ్మం పల్లి మాజీ ఉపసర్పంచ్ సుభాష్ నాయకులు పెద్దలుడి రాజు
సుర్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

న్యాల్కల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ యువ నాయకుల సేవా కార్యక్రమం



- మోదీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

న్యాల్కల్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని న్యాల్కల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ యువ నాయకుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను బీజేపీ యువ నాయకులు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పేదలు, నిరుపేదలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో పండ్ల పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏకనాథ్ రావు పాటిల్, శ్రీకాంత్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, నవీన్ ముదిరాజ్, వాసు మడివాల్, అశోక్, నరసింహులు, లడ్డూ, శ్రీకాంత్, సందీప్, శేఖర్ తదితర బీజేపీ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సేవా సంకల్ప్ అభియాన్

ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ

జన్మదిన శుభాకాంక్షలు



సదాశివపేట ధరణి న్యూస్, సెప్టెంబర్ 17: సదాశిపేట మండల అధ్యక్షుడు బిజెపి కరణం ఆదిత్య మండలంలో గల గ్రామాలలో ప్రతి ఒక్కరు దీపాలు వెలిగించి భారతదేశ ప్రధానమంత్రి ప్రధాని నరేంద్ర మోది కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని గ్రామాలలో ప్రజలు అందరూ దీపాలు వెలిగించి తెలియజేయాలి కరణం ఆదిత్య మోది అభిమానులకు తెలిపారు
ప్రజా సేవే పరమ ధ్యేయంగా...దేశ అభివృద్ధే లక్ష్యంగా...25 సంవత్సరాల అంకితభావంతో ప్రజా జీవితంలో సేవలందిస్తున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన 76వ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న సాయంత్రం 6:00 గంటలకు సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా దీపం వెలిగించడం జరిగింది.ఈ దీపం దేశ సేవకు, అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రతీకగా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ...
గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
ఖ. ఆదిత్య సదశిపేట మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రధానమంత్రి అభిమానులు దీపాలు వెలిగించారు

ఖేడ్‌లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం..

విజయవంతం చేయాలి: మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి

- పరిసరాల పరిశుభ్రత పై అవగాహన.. తడి, పొడి చెత్తను వేరు చేయాలని మహిళలకు సూచన



నారాయణఖేడ్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17::ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వస్పరి ప్రశాంతి పిలుపునిచ్చారు.నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించి, స్వచ్ఛతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ ప్రశాంతి తెలిపారు. ముఖ్యంగా ఇళ్ల నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.స్వచ్ఛత కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ శాఖలకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరిస్తే పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు శంకర్, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం


- జాతీయ జెండా ఆవిష్కరణ.. పంచాయతీ సిబ్బందికి శానిటైజర్లు, సామగ్రి పంపిణీ





న్యాల్‌కల్ ధరణి న్యూస్, సెప్టెంబర్ 17:తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని న్యాల్కల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి లక్ష్మి--ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.అనంతరం తెలంగాణ కోసం పోరాడిన యోధుల సేవలను స్మరించుకున్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి శానిటైజర్లు, అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బంది సేవలను అభినందించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరోజ--ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ కుమార్, బొల్లి కాశప్ప, హోతి ఉమేష్, మన్నేల్లి ప్రభు, గొల్ల రాములు, బిజిలిపూర్ విష్ణు, శ్రీశైలం, మానెప్ప, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు..

హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

లక్నవరం సరస్సు.. నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

శామీర్‌పేట్ లేక్.. హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళ్లు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

డిండి.. నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

కొండపోచమ్మ.. నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

అనంతగిరి.. ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు పంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

కీసరపోదాం.. ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

రాచకొండ కోట.. నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సంద ర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలు న్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర పంటివి ఉన్నాయి.

నల్లమల అడవులు.. నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

సిటీ చుట్టూ థీమ్‌లు.. ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఖుర్చపరిచే పార్కులు.. హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అదివిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. బ్రీహాస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.

చలో ఊటీ..
రూ. 9వేలకే ఆరు రోజుల ట్రిప్. పూర్తి వివరాలు



వేసవి సెలవులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా వేసవి సెలవులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా ఈ ట్రిప్ సాగుతుంది. బెంగళూరు - ఊటీ - మైసూర్ పేరుతో తీసుకొచ్చిన ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..

మొదటి రోజు: టూర్‌లో భాగంగా తొలి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభమవుతుంది. యాత్రి నివాస్ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు, బషీర్‌బాగ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరుతుంది. రాత్రంతా ప్రయాణించి ఉదయం బెంగళూరు చేరుకుంటారు.

రెండో రోజు: రెండో రోజు బెంగళూరులో లోకల్ సైట్ విజిటింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా బుల్ టెంపుల్, లాల్ బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్ విజిటింగ్ ఉంటుంది. రాత్రి బెంగళూరులోనే బస చేయాల్సి ఉంటుంది.

మూడో రోజు: ఇక మూడో రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఊటీ బయలుదేరాల్సి ఉంటుంది. మధ్యాహ్నానికి ఊటీ చేరుకుంటారు. ఆ తర్వాత లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. దొడ్డపెట, బొటానికల్ గార్డెన్ చూడొచ్చు. భోజనం తర్వాత రాత్రి ఊటీలో బస ఉంటుంది.

నాలుగో రోజు: టూర్‌లో నాలుగో రోజు ఉదయం మైసూర్ వెళ్తారు. సాయంత్రానికి మైసూరు చేరుకుంటారు. అనంతరం బృందావన్ గార్డెన్ సందర్శన ఉంటుంది. రాత్రికి భోజనం, మైసూరులో బస ఉంటుంది.

ఐదో రోజు: ఐదో రోజు ఉదయం 7 గంటలకు మైసూరు లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా చాముండేశ్వరి ఆలయం, మైసూరు మహారాజ ప్యాలెస్, బిగ్ బుల్ టెంపుల్ చూడొచ్చు. అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణం మొదలవుతుంది. రాత్రి మైసూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది.

ఆరో రోజు: ఆరో రోజు తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.


ధర విషయానికొస్తే..

ఇక ఈ టూర్ ధర విషయానికొస్తే.. నాన్ ఏసీ బస్ ప్యాకేజీ పెద్దలకు రూ. 9,900, 5 నుంచి 12సంవత్సరాల పిల్లలకు రూ.7,920 ఉంటుంది. టూర్ ప్యాకేజీలో వోల్వో బస్సులో ప్రయాణం, నాన్ ఏసీ వసతి కవర్ అవుతుంది.

యూరప్‌లోని ఆ రెండు దేశాలు ఉద్యోగులకు డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి..

యూరప్‌లోని స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ఉద్యోగులకు తీపి కబురు చెప్పాయి. భారీ వేతనంతో పనిచేసేవారికి డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. పూర్తి వివరాల కోసం ఇక్కడ చదవండి.అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు కొవిడ్-19 చాలా మందికి తమవారిని దూరం చేసి ఎనలేని బాధను మిగల్చడమే కాకుండా కొంత మందికి వర్క్ పరంగా కొంచెం రిలీఫ్‌ని ఇచ్చిందనే చెప్పాలి. కరోనా కారణంగా ఐటీ కంపెనీలన్నీ దాదాపు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూమ్ ఆప్షన్ కల్పించింది. దీంతో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆన్‌లైన్ వ్యవహారాలు చూసుకునేవారంతా ఇంటి నుంచే పని చేయడం మొదలెట్టారు. అయితే, ఇక్కడ కొంత మంది ఈ వర్క్ ఫ్రం హెూమ్ అవకాశాన్ని కూడా తమకు నచ్చిన విధంగా ప్లాన్ చేసుకోవడం ప్రారంభించారు. కరోనా టైమ్‌లో ఇంట్లో నుంచే పనిచేసినా తర్వాత తమకు నచ్చిన చోటుకు వెళ్లి హాయిగా వర్క్ చేస్తూనే వెకేషన్ ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారు.





అలా ప్రత్యేకంగా సెలవులు పెట్టకుండానే తమకు నచ్చిన ప్రదేశాన్ని చూసొస్తున్నారు. అలాంటి వారికే ఇప్పుడు యూరప్‌లోని రెండు దేశాలు డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు ఇకపై ఆయా దేశాలకు వెళ్లి మరీ తమ పనులు కొనసాగించుకోవచ్చు. ఆ విశేషాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

డిజిటల్ నోమాడ్ వీసాలంటే..

ఈ కొత్త వీసాల విధానంతో ఉద్యోగులు తమ సొంత దేశంలో కాకుండా ప్రపంచంలోని ఉత్తమ ప్రదేశాల్లో విహరిస్తూ పని చేసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే వర్క్ ఫ్రం అదర్ కంట్రీస్‌గా చెప్పుకోవచ్చు. అందుకు అనుగుణంగానే అనేక దేశాలు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి. తాజాగా ఆ జాబితాలో స్పెయిన్, పోర్చుగల్ చేరాయి. నివేదికల ప్రకారం 30 కన్నా ఎక్కువ దేశాలు పని చేసే నిపుణులకు, స్వయం ఉపాధి చేసుకునేవారికి ఈ 'డిజిటల్ నోమాడ్ వీసా'లను అందిస్తాయి. దీంతో సదరు వ్యక్తులు ఆయా దేశాల్లోని మారుమూల ప్రాంతాల నుండి కూడా పని చేసుకునేందుకు అనుమతిస్తారు.

అదంత సులువేం కాదు..

అయితే, డిజిటల్ నోమాడ్ వీసాలు పొందడం అంత సులువైన పనేంకాదు. అందుకు సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినమైనవనే చెప్పాలి. అందులో అతి ముఖ్యమైనది కనీస బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండటం లేదా ఆయా దేశాలను బట్టి మారే నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించడం. ఉదాహరణకు పోర్చుగల్‌ను తీసుకుంటే.. ఆ దేశంలో కనీస వేతనం కన్నా పర్యాటకులు నాలుగు రెట్లు సమానమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉండాలి. అలా ప్రస్తుత కరెన్సీ ప్రకారం లెక్కిస్తే నెలకు ఆ3,040 పోర్చుగల్‌లో సంపాదిస్తే అది మనవద్ద సుమారు ?2.7 లక్షలు కలిగి ఉండాలి. అలా మీరు కూడా ఆ రెండు యూరప్ దేశాల్లో ఎక్కడైనా విహరిస్తూ వర్క్ చేసుకోవాలనుకుంటే అందుకు సంబంధించిన విషయాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

స్పెయిన్ వీసా కావాలంటే..

స్పెయిన్ అందించే డిజిటల్ నోమాడ్ వీసా పొందాలనుకుంటే వారు స్వయం ఉపాధి కలిగి ఉండాలి. అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూపించాలి. ఫ్రీలాన్సర్లు వారి పనికి సంబంధించిన రుజువులను, ఆర్థిక వనరులను చూపించాలి. అలాగే స్పెయిన్‌లో కాకుండా ఇతర దేశాల్లో ఉన్న కంపెనీల్లో పనిచేసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి రిమోట్‌గా పని చేయడానికి గల అనుమతులు ఉండాలి. స్పానిష్ సంస్థల నుండి గరిష్టంగా 20 శాతం సంపాదించే వారు కూడా ఈ వీసా పొందడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివసించని వారు, స్పెయిన్‌లో చట్టవిరుద్ధంగా నివసించని వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

అక్కడ ఎంతకాలం ఉండొచ్చు..

ప్రస్తుతం స్పెయిన్ ఈ వీసాలను ఒక ఏడాది కాలవ్యవధితో అందిస్తోంది. అయితే, ఒక వ్యక్తి స్పెయిన్‌లో టూరిస్ట్ వీసాపై ఉన్నట్లయితే వారు అక్కడి నుండే మూడు సంవత్సరాల పాటు ఉండేందుకు %ణచీ% కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత వారి వీసాను ఐదు సంవత్సరాల వరకు పునరుద్ధరించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. అది కూడా వారు ఏడాదిలో ఆరు నెలల పాటు స్పెయిన్‌లో ఉంటేనే అర్హులవుతారు.

పోర్చుగల్ వీసా కావాలంటే..

ఇక పోర్చుగల్ %ణ%8 డిజిటల్ నోమాడ్ వీసా కోసం ఎవరైనా స్వయం ఉపాధి పొందేవారు, ఫ్రీలాన్సర్లు, వారి పనికి రుజువును చూపించుకోగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిమోట్‌గా పని చేయడానికి అనుమతి ఉండే ఉద్యోగులై ఉండాలి. పోర్చుగల్ బయట ఉన్న కంపెనీల్లో ఉద్యోగి ఎవరైనా అప్లే చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివాసం ఉండని వారు కూడా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు...

అక్కడ ఎంత కాలం ఉండొచ్చు..

పోర్చుగల్‌కు వలస వెళ్లాలని చూస్తున్న రిమోట్ కార్మికుల కోసం రెసిడెన్సీ పర్మిట్ కార్డ్ లేదా పాస్‌పోర్ట్ వీసాను అందిస్తోంది. అయితే, ఈ దేశం కూడా డిజిటల్ నోమాడ్ వీసాలను ఏడాది కాలవ్యవధితోనే అందిస్తోంది. మరోవైపు పర్మిట్ కార్డ్ రెండేళ్లపాటు చెల్లుబాటవుతుండగా దాన్ని మూడేళ్లకు పునరుద్ధరించుకునే వెసులు బాటు ఉంది. దీంతో మీరూ ఏదైనా కంపెనీలో పనిచేస్తూ భారీ జీతం పొందుతున్నవారైతే ఆలస్యం చేయకుండా ఈ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

DHARANI NEWS DAILY
ధరణి న్యూస్
www.dharaninews.com
తెలుగు దినపత్రిక


నడుము చూపిస్తూ హొయలు పోతూ...

లెజెండ్ బ్యూటీ కవ్వింత



మోడల్‌గా కెరీర్ ను ఆరంభించి ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. తెలుగు లో ఈ అమ్మడు రెయిన్ బో అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. అయితే బాలయ్య లెజెండ్ సినిమాలో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. లెజెండ్ సినిమా తో వచ్చిన సక్సెస్ కారణంగా ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తుందని అంతా భావించారు. కానీ లెజెండ్ సినిమా యొక్క సక్సెస్ ను సోనాల్ చౌహాన్ సద్వినియోగం చేసుకోలేక పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు సోనాల్ నటన పరంగా పలు సినిమాలో మెప్పించింది కానీ ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది.ఈ మధ్య కాలంలో ఆఫర్లు తగ్గినా కూడా వార్తల్లో మాత్రం ఉంటూనే ఉంది. కారణం సోనాల్ యొక్క అందం. ఇన్ స్టా గ్రామ్ లో ఈమె షేర్ చేసిన ఫోటోలు మరియు వీడియోలు ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉన్నాయి. ముఖ్యంగా ఈమె స్కిన్ షో ఫోటోలు కన్నుల విందు చేస్తున్నాయి. తాజాగా టాప్ ను ఇంకాస్త పైకి అన్నట్లుగా మడిచి నడుము అందాన్ని చూపిస్తూ హొయలు పోతూ కన్నుల విందు చేస్తుంది. ఆకట్టుకునే అందం తో ఈమె సొంతం అవ్వడంతో అంతా కూడా ఈ ఫోటోలను తెగ లైక్ చేస్తున్నారు. ఈ స్థాయిలో కవ్విస్తూ ఉంటే మళ్లీ ఈమెను తెలుగు లో స్టార్ ఫిల్మ్ మేకర్స్ కోరుకునే అవకాశాలు ఉన్నాయి. పూర్తిగా టాలీవుడ్ కు దూరం అవ్వకుండా అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటిస్తుందేమో చూడాలి.

కృతిశెట్టి.. గ్లామర్ డోస్‌తో చంపేస్తోందిగా..



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా ఎదిగేందుకు కృతి శెట్టి తెగ ప్రయత్నిస్తోంది. ఈ క్యూట్ అండ్ హాట్ బ్యూటీ ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో కృతి క్రేజ్ బాగా పెరిగిపోయింది. ఈ సినిమా విడుదల సమయంలో కృతి జస్ట్ టీనేజ్ గర్ల్. దీంతో చాలా ఫ్రెష్ లుక్ తో కనిపించి ఆకట్టుకుంది. అందం అమాయకత్వం కలబోసినట్లుగా ఉండటంతో అందరికీ తెగ నచ్చేసింది. అప్పటి నుంచి చాలా కాలం అందరూ బేబమ్మ జపమే చేశారు.ఆ తర్వాత ఈ బ్యూటీకి ఆఫర్లు బాగానే క్యూ కట్టాయి. వరసగా కుర్ర హీరోల సరసన నటించేసింది. శ్యామ్ సింగరాయ్ బంగార్రాజు సినిమాలు హిట్ అయ్యాయి. కానీ ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గం వారియర్ తాజాగా కస్టడీలు ప్లాప్ లు కావడంతో ఆమె గ్రాఫ్ కాస్త వెనకపడింది. అందుకు ఈ సారి నుంచి సినిమాల ఎంపిక విషయంలో చాలా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తన లుక్ మొత్తం కృతి మార్చేసింది. చాలా ఫిట్ గా మారింది. సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా మారింది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం మొదలుపెట్టింది. ఈ ఫోటోలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. మొన్నటి మొన్న చీరలో అందరినీ మెస్మరైజ్ చేసిన ఈ బ్యూటీ తాజాగా లెహంగాలో మెరిసింది. బ్రౌన్ కలర్ పింక్ ప్లోరల్ కాంబినేషన్ లెహంగాకి మల్టీ కలర్ స్లీవ్ లెస్ జాకెట్ తో పెయిర్ చేసింది. హెయిర్ పోనిటైల్ గా టై చేసింది. ఇక చెవులకు పెద్ద జంకాలు ధరించింది. తన నడుము అందాల వరకు చూపిస్తూ ఫోటోలు షేర్ చేసింది.

కాగా దానికి ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు ఆకట్టుకుంటోంది. మళ్లీ ఫ్రెష్ గా స్టార్ట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఫ్రెష్ గా స్టార్ట్ చేయడం అంటే కొత్త ప్లేస్ కి మారడం కాదని మైండ్ సెట్ మార్చుకోవడం అంటూ పేర్కొనడం గమనార్హం. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం వరస ఫ్లాప్ లో డీలా పడిన కృతికి ఓ స్టార్ హీరోలో నటించే అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో కృతి పాత్ర కాస్తా గ్లామరస్గా ఉంటుందట. అందులో భాగంగా ఓ సన్నివేశంలో కథకు తగ్గట్లు కృతి బికినీలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమాలో బికినీ ధరించేందుకు నిర్మాతలు కృతికి రూ. 4 కోట్లు ఇచ్చేందుకు రెడీగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం రూమర్స్ మాత్రమే. దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

ట్రెండ్ ను ఫాలో అవుతున్న బాలయ్య.. 80స్ లుక్ లో



ఫ్యాషనిస్టా జాన్వీ.. ఆ కటింగ్‌లోనే ఉంది మజాక్!

ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని అనుకరించడంలో నేటితరం కథానాయికలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. ముఖ్యంగా శ్రీదేవి నటవారసురాలిగా వెండి తెరకు పరిచయమైన జాన్వీ కపూర్ నటవారసుల్లోనే ట్రెండీ ఫ్యాషనిస్టాగా వెలిగిపోతున్న సంగతి తెలిసిందే. నిరంతరం ఫ్యాషన్ సెన్స్ పరంగా గేమ్ ని పీక్స్ కి చేర్చడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ విఫలం కాలేదు.బికినీ ధరించినా.. స్విమ్ సూట్ లో హొయలొలికించినా లేదా ట్రెడిషనల్ శారీలో గుబులు పెంచినా జాన్వీ స్టైలే వేరు. చిట్టి పొట్టి నిక్కర్లలో స్పెషల్ ట్రీట్ కి అసలు కొదవే లేదు. తాజాగా జాన్వీ ధరించిన చినుగుల పచ్చ గౌను అంతే ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. డార్క్ గ్రీన్ డిజైనర్ గౌనులో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. నిజానికి మామ్ శ్రీదేవిలానే చామనఛాయలో కనిపించే జాన్వీ ఈ స్పెషల్ డ్రెస్ లో సంథింగ్ హాట్ గా కనిపిస్తోందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. జాన్వీ కెరీర్ మ్యాటర్ కి వస్తే .. వరుసగా రిలీజ్ కి రానున్న డిస్నీ సినిమాలకు ప్రమోటర్ గా భారీ కాంట్రాక్టును కుదుర్చుకుంది.

సినిమాల పరంగా జాన్వీ కపూర్ చివరిసారిగా మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన సర్వైవల్ థ్రిల్లర్ చిత్రం -మిలిలో కనిపించింది. ఈ చిత్రం 2019లో వచ్చిన మలయాళ చిత్రం హెలెన్‌కి రీమేక్. ఈ చిత్రాన్ని బోనీ కపూర్ సమర్పణలో జెడ్ స్టూడియోస్ నిర్మించింది. ఇందులో జాన్వీ కపూర్ సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా నటించారు. తదుపరి బవాల్-'మిస్టర్ అండ్ మిసెస్ మహి-30 లాంటి భారీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. జాన్వీ కపూర్- వరుణ్ ధావన్ జంటగా నటించిన బవాల్ చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ 30 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.

సోషల్ మీడియా ప్రపంచాన్ని ప్రస్తుతం ఒక సరికొత్త నాస్టాల్జిక్ ట్రెండ్ ఊపేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ తెరిస్తే చాలు, సరిగ్గా నలభై ఏళ్ల కిందటి వైబ్ గుర్తుచేసేలా అచ్చం 1980ల నాటి వింటేజ్ చిత్రాలు కనువిందు చేస్తున్నాయి.: సోషల్ మీడియా ప్రపంచాన్ని ప్రస్తుతం ఒక సరికొత్త నాస్టాల్జిక్ ట్రెండ్ ఊపేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ తెరిస్తే చాలు, సరిగ్గా నలభై ఏళ్ల కిందటి వైబ్ గుర్తుచేసేలా అచ్చం 1980ల నాటి వింటేజ్ చిత్రాలు కనువిందు చేస్తున్నాయి. '1980ం ూూ×ృ్ష్ట్రశీశీ ంతీవఅఎ' పేరుతో వైరల్ అవుతున్న ఈ క్రేజ్‌ను మన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ 'దాదా' పిక్స్ మరింత హీటెక్కించాయి. బాలయ్య వింటేజ్ గ్యాంగ్‌స్టర్ లుక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.ఆ విశేషాలు చూద్దాం.. కెమెరా వెనుక నుంచి స్క్రీన్ ముందుకు.. అనుకోకుండా స్టార్లయిన హీరోలు! సోషల్ మీడియాను ఊపేస్తున్న ఏఐ ట్రెండ్: ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మ్యాజిక్‌తో పాతకాలపు జ్ఞాపకాలు మళ్లీ కళ్లముందుకు వస్తున్నాయి. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ సాయంతో ఎలాంటి ప్రత్యేక నైపుణ్యం లేకుండానే తమ ఫోటోలను 80ల నాటి క్లాసిక్ రెట్రో లుక్‌లోకి మార్చేస్తున్నారు నెటిజన్లు. కేవలం ఒక ప్రాంప్ట్ ఇచ్చి క్షణాల్లో పాత సినిమాల హీరోల రేంజ్ వింటేజ్ ఫోటోలను తయారుచేసుకుని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. పాన్ సౌత్ సినిమా ఆఫర్.. ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఇవే! 'దాదా' లుక్‌తో బాలయ్య విధ్వంసం.